# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 26 ఫిబ్రవరి 2024


## టీడీపీ ఇన్‌ఛార్జిగా నన్ను ప్రకటించడం వైసీపీ జీర్ణించుకోలేకపోతోంది

### టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవిరెడ్డి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



టీడీపీ ఇన్‌ఛార్జిగా తనను ప్రకటించి నందుకు వైసీపీ నేతలు, నాయకులు జీర్ణించు కోలేకున్నారని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి రెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆమె మాట్లాడుతూ మహిళ అని చూడకుండా అంజాద్‌బాషా సోదరుడు అహ్మద్ బాషా అసభ్యకరంగా మాట్లాడు తున్నాడని మహిళలను కించపరిచే డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, అతని సోదరుడు అహ్మద్ బాషా గెలుపు గర్వంతో ఊగిపోతున్నారని వచ్చే ఎన్నికల్లో ఓటమి రుచి చూపిస్తామని పేర్కొన్నారు. నాపై అవాక్కులు, చవాక్కులు పేలితే సహించేది లేదని అందరి ఇళ్లలో మహిళలు ఉన్నారని మహిళలను కించపరిస్తే కడప ప్రజలు చూస్తూ కోరుకోరని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. సమావేశంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీడీపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డిని కలిసిన రాంప్రసాదరెడ్డి

## అన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

# 5గురు దుర్మరణం



మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :

మదనపల్లె - బెంగళూరు జాతీయ రహదారిపై ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. జాతీయ రహదారి రక్తంతో తడిసిన విషాదకర సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. స్కార్పియో వాహనం లారీని ఢీకొట్టడంతో పాటు, నడిచి వెళ్లుతున్న ఇద్దరిని ఢీకొంది. ఈ ప్రమాదంలో మదనపల్లె పట్టణంకు చెందిన తిలక్ (19), శ్రీనాథ్ (25), విక్రమ్ (30), బార్లపల్లికి చెందిన చంద్ర (50), సుబ్రమణ్యం అచారి (60)లు దుర్మరణం చెందగా, చరణ్‌కుమార్ (25), మహేష్ (39), హరీష్ (30)లు గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె పట్టణం జగన్‌కాలనీకి చెందిన మల్లికార్జున, భాగ్యమ్మ దంపతుల కుమారుడు తిలక్ డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. తట్టివారిపల్లికి చెందిన శ్రీనాథ్ ఆర్మీకి వెళ్లటంకోసం శిక్షణలో వుండగా, లేట్ చలపతి కుమారుడు విక్రమ్ అమెరికా ఉద్యోగం చేస్తూ ఇటీవలే వెకేషన్ పిరియడ్‌లో మదనపల్లెకు విచ్చేశాడు. మరో వారం రోజుల్లో విక్రమ్ తిరిగి అమెరికాకు వెళ్లాల్లి వుంది. ఈ ముగ్గురు పట్టణంకు చెందిన చరణ్‌కుమార్, మహేష్, హరీష్‌లతో కలిసి స్కార్పియోలో బార్లపల్లికి వెళ్లి తిరిగి మదనపల్లెకు వస్తుండగా, బార్లపల్లి సమీపంలోనే లారీని ఢీకొంది. ఆదే సమయంలో పాలు విక్రయించుకుని ఇంటికి నడిచి వెళ్లుతున్న చంద్ర, సుబ్రమణ్యం అచారిలను కూడా ఈ వాహనం ఢీకొంది.



ఈ ప్రమాదంలో తిలక్, శ్రీనాత్, విక్రమ్‌లతో పాటు, నడిచి వెళ్లుతున్న రైతులు చంద్ర, సుబ్రమణ్యం అచారిలు అక్కడికక్కడే మృతి చెందగా, మహేష్, హరీష్, చరణ్‌కుమార్‌లు గాయపడ్డారు. గాయపడిన వీరిని 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించగా, వీరిలో మహేష్, హరీష్‌ల పరిస్థితి విషమంగా వుందని వైద్యులు తిరుపతికి రెఫర్ చేశారు. సంఘటనా జరిగిన విషయం తెలుసుకున్న తాలుకా సిఐ ఎస్.శేఖర్ సిబ్బందితో సంఘటనా స్థలంకు చేరుకుని



మృతి చెందిన తిలక్ (ఫైల్)



మృతి చెందిన శ్రీనాథ్ (ఫైల్)



ప్రమాదానికి కారణమైన స్కార్పియో

పరిశీలించారు. మృతదేహాలను శవపరీక్షల నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

**రోడ్డుపై ధర్నా నిర్వహించిన బార్లపల్లి గ్రామస్తులు...**

నడిచి వెళ్లుతున్న ఇద్దరు రైతులు చంద్ర, సుబ్రమణ్యం అచారిలో రోడ్డు ప్రమాదంలో చనిపోవటంతో ఆ గ్రామ ప్రజలు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడపటంతోనే తమ గ్రామస్థులు చనిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల నిర్లక్ష్యంగా వహరిస్తుండటంతోనే వాహనదారులు కర్ణాటక రాష్ట్ర సరిహద్దులో మద్యం సేవించి వస్తున్నారన్నారు. పోలీసులు డ్రంక్అండ్‌డ్రై నిర్వహించి కేసులు పెడితే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఇకపై రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని పోలీసులు హామీ ఇవ్వటంతో వారు ధర్న విమర్శించారు.

**మృతులను పరామర్శించిన పలువురు నాయకులు......**

రోడ్డు ప్రమాదంలో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యేలు దొమ్మల పాటి రమేష్, షాజహాన్‌బాసా, వైఎస్ఆర్ సిసి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్, పలువురు నాయకులు హుటాహుటిన ఆస్పత్రికి చేరుకుని పరిశీలించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మృతి చెందిన వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## ఎస్.వి.సతీష్‌రెడ్డి చుట్టూ పులివెందుల రాజకీయం

- వైఎస్ఆర్‌సీపీలో చేరాలంటూ ఆ పార్టీ నేతల కలయిక
- సొంత గూటికి రావాలంటూ బీటెక్ రవి మంతనాలు
- మరికొన్ని పార్టీల నేతలు కలిసే అవకాశం?
- సతీష్‌రెడ్డి వైకాపాలో చేరతారా? టీడీపీవైపు మొగ్గుచూపుతారా?



వేంపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

పులివెందుల రాజకీయం శాసనమండలి డిప్యూటి మాజీ చైర్మన్ ఎస్.వి.సతీష్‌రెడ్డి చుట్టూ తిరుగుతోంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు మరికొన్ని రోజుల్లో నోటిఫికేషన్ వెలువడనుంది. ఈ నేపథ్యంలో సతీష్‌కుమార్‌రెడ్డి మనకు అవసరమని భావించి అటు వైఎస్ఆర్‌సీపీ, ఇటు టీడీపీ పోటాపోటీగా కలిసి తమ పార్టీలోకి రావాలంటూ మంతనాలు జరుపుతున్నారు. తమ పార్టీలోకి వస్తే సముచిత స్థానం కల్పిస్తామని హామీఇస్తున్నారు. వైఎస్ఆర్‌సీపీకి చెందిన ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబులు శనివారం వేంపల్లెకు వచ్చి సతీష్‌రెడ్డిని కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆహ్వానం మేరకు తమ పార్టీలోకి రావాలంటూ సతీష్‌రెడ్డితో చర్చించారు. పార్టీలో సముచితస్థానం కల్పిస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా ఈ విషయాన్ని పులివెందుల టీడీపీ అభ్యర్థిగా ప్రకటించిన బీటెక్ రవి గమనించి తన అనుచరులతో ఆదివారం ఉదయం సతీష్‌రెడ్డిని కలిశారు. సొంతగూటికే వచ్చి టీడీపీకి మీ అమూల్యమైన సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. తన నిర్ణయాన్ని ఇప్పుడే చెప్పలేనని, తన అనుచరులతో చర్చించి తరువాత నిర్ణయాన్ని వెలువరిస్తానని సతీష్‌రెడ్డి ఆయా పార్టీల నేతలకు తెలిపారు. ఇదిలా ఉండగా సతీష్‌రెడ్డి టీడీపీవైపు మొగ్గ చూపుతారా లేక వైఎస్ఆర్‌సీపీవైపు మొగ్గచూపుతారా అన్న విషయం ప్రశ్నార్థకం గా మారింది. కాంగ్రెస్ పార్టీ, బీజేపీ నేతలు కూడా సతీష్‌రెడ్డిని కలిసి తమ పార్టీలోకి రావాలంటూ కోరే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబు తున్నారు. దీన్నిబట్టి చూస్తే పులివెందుల రాజకీయం సతీష్‌రెడ్డి చుట్టూ తిరుగుతోంది.

**- ఏ పార్టీవైపు మొగ్గు చూపుతారో?**

శాసనమండలి డిప్యూటి మాజీ చైర్మన్ ఎస్.వి.సతీష్‌రెడ్డికి పులివెందుల నియోజకవర్గస్థాయిలో ఓటుబ్యాంకు ఉంది. అలాగే వేంపల్లెలో మెజార్టీ శాతం ఓటుబ్యాంకు ఉంది. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న ఆయనకు అనేక గ్రామాల్లో ఆయా వర్గాలతో పాటు అనుచరులు కూడా ఉన్నారు. ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో సతీష్‌రెడ్డిపై వైఎస్ఆర్‌సీపీ, టీడీపీలు తమ పార్టీలోకి రావాలంటూ ఎవరికి వారు ఆహ్వానిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఓటు విలువైనదిగా (మిగతా 2వ పేజీలో)

## టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డికి సన్మానం

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



కడప జిల్లా టిడిపి అధ్యక్షులుగా నియమించబడి మొదటిసారి ప్రొద్దుటూరు చేరుకున్న టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డికి టిడిపి ఇన్చార్జీ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆదివారం ప్రవీణ్ నివాసంలో ఆయనకు పూలమాలలు వేసి పలువురు టిడిపి నాయకులు శుభాకంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం కోసం కృషి చేయవలసినదిగా నాయకులు, కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు జబీవుల్లా, మాజీ పట్టణ అధ్యక్షులు ఈవి సుధాకర్ రెడ్డి, ప్రొద్దుటూరు మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, రాజుపాళెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మెన్ బండిభాస్కర్‌రెడ్డి, 22వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్‌గౌస్, మాజీ కౌన్సిలర్ సీతారామిరెడ్డి, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## గాలేరు-నగరి ప్రాజెక్టు పూర్తి చేయడం నా ఆశయం

విలేకర్ల సమావేశంలో రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి 2లో






## గ్రామాల్లో మంచినీటి సమస్య

దువ్వూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ఈ ఏడాది వర్షాలు లేకపోవడం, కేసీకి నీరు రాకపోవడంతో మండలంలోని అన్ని గ్రామాల్లో మంచినీటి సమస్య మొదలైంది. దువ్వూరు, గుడిపాడు, చింతకుంట, చిన్న సింగనపల్లె గ్రామాల్లో రోజు రోజుకు గొట్టపు బావుల్లో నీటి మట్టం తగ్గడంతో ప్రజలు నీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. చింత కుంట, గుడిపాడులో సుమారు 300 అడుగులు ఉన్నా నీరు రావడం లేదు. పంచాయతీల వద్ద నిధులు లేకపోవడంతో సర్పంచులు కూడా నీటి సమస్యను పరిష్కరించలేక పోతు న్నారు. మండల కేంద్రమైన దువ్వూరులో ఇందిరమ్మ కాలనీ, తెలుగుగంగ కాలనీ ప్రాంతాల్లో 2 రోజుల కొకసారి కూడా నీరు రావడం లేదు. సమస్యను అధికారుల దృష్టికి తెచ్చినా పట్టించు కోవడం లేదు. ప్రస్తుతం దువ్వూరులో కేసీ ఒక వైపు నీటి సమస్య ఉంది. మరికొద్ది రోజుల్లో కూడా సమస్య ఉండే అవకాశం ఉంది. సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## కింగ్‌మేకర్ మేడా రఘునాథరెడ్డి

### అంచెలంచెలుగా... రాజ్యసభ ఎంపీగా



మేడా రఘునాథరెడ్డిని అభినందిస్తున్న సీఎం జగన్

రాజంపేటఅర్బన్ ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

గ్రామీణ నేపథ్యం నుంచి కార్పొరేట్ స్థాయికి...తండ్రి అడుగుజాడల్లో చిన్న కాంట్రాక్టర్ స్థాయి నుంచి స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ స్థాయికి... ఇరిగేషన్ వర్క్సు నుంచి కోల్‌మైన్ వరకు ... ప్రాజెక్టుల నుంచి పోర్టుల నిర్మాణం దాకా... స్వగ్రామం నందలూరు మండలం చెన్నయ్యగారిపల్లెలో రాజకీయాల్లో ఓనమాలు నేర్చుకుని నేడు రాజ్యసభకు ఎంపీగా మేడా రఘునాథరెడ్డి... ఇంతింతై వరుడింతై అన్నట్లుగా... దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నుంచి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి ఆ తర్వాత చంద్రబాబునాయుడు, కెసిఆర్, నేడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దాకా దిగ్గజ సీఎంలతో ప్రత్యక్ష సంబంధాలున్న విధేయతకు మారుపేరుగా రాజకీయ ప్రస్థా నంలో ఉన్నత స్థాయికి ఎదిగారు... ఎంత ఎదిగినా ఒదుగుతూ ఉంటారు. రాజకీయాల్లో అద్భుత అవకాశాలు వచ్చినా తోసిరాజని ప్రత్యక్ష రాజకీయాల్లో ఉంటున్న తన అన్న, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డికే ఏ అవకాశమైనా ఇవ్వాలని కోరడం రఘునాథరెడ్డి నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం. రాజంపేట అసెంబ్లీకి పోట చేయాలని సీఎం జగన్ మోహన్‌రెడ్డి కోరినా మా అన్నకే టికెట్ ఇవ్వండి. గెలిపించుకు వస్తానని చెప్పిన ధీశాలి. పోల్ మేనేజ్‌మెంట్‌లో ఆయనకు ఆయనే సాటి. అందుకే ఉమ్మడి కడప జిల్లాలోనే కాదు అన్నమయ్య జిల్లాలోనూ క్రియాశీలక నేతగా మారారు. ఉమ్మడి కడప జిల్లాలో 2014లో తొమ్మిది స్థానాల్లో వైసిపి విజయభేరి మోగించినా టిడిపి అభ్యర్థిగా తన అన్న మల్లికార్జునరెడ్డిని గెలిపించడంలో కీలకపాత్ర పోషించారు. ఆ తర్వాత ఎన్నికల్లోనూ రాజంపేట రాజకీయ చరిత్రలోనే కనీవినీ ఎరుగని మెజార్టీ తో తన అన్నను గెలిపించి శభాష్ అనిపించారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా పోటీ చేయాలని రెండు జిల్లాల్లో కోరినా తాను ప్రత్యక్ష రాజ కీయాలకు దూరమని సున్నితంగా తిరస్కరించారు. రాజకీయాల్లోనే కాదు నిర్మాణాల్లోనూ మేడా రఘునాథ రెడ్డి కింగ్‌మేకర్. 1955 నుంచి రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ చరిత్రలో ఎవరికీ సాధ్యం కానీ రాజ్యసభ ఎంపీ పదవి రఘునాథరెడ్డిని వరించింది. దటీజ్ రఘునాథరెడ్డి.







## కోడూరు రాజకీయం మలుపు తిరుగుతోంది..!

### అభ్యర్థుల ఎంపిక పట్ల తర్జనభర్జన

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



రైల్వేకోడూరు నియోజక వర్గంలో ప్రధాన పార్టీల రాజకీయం మలుపులు తిరుగుతూ రసవత్తరం గా మారుతోంది. కొన్ని పార్టీలలో మూడుముక్కలాట మూడు ముక్క లుగా చీలిపోయి కుమ్ములాట మొదలవుతోందని సంకేతాలు వీస్తున్నా యి. వైసీపీలో ఎవరికి సీటు అనే ప్రశ్న ఉత్కంఠంగా మారినా ఆ తరువాత అసెం బ్లీ బరిలో పలువురు విద్యావేత్తలు సీటు కోసం ఆశిస్తున్నా ఆచరణలోకి పెద్దల దృష్టికి ఫోన్ ఇవ్వలేదని తెలుస్తోంది. టీడీపీలో మూడు వర్గాలుగా అభ్య ర్థులు నాకంటే నాకని ప్రచారాలు మొదలు పెడుతూ ప్రచారం సాగిస్తూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క జనసేన పార్టీ రైల్వే కోడూరు టికెట్ మాకే కేటా యిస్తా రని ఆశతోనూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన పార్టీలలో నాయకుల మధ్య సయోధ్య కుదరక పైకి కౌగిలించుకొంటూ కడుపులో కత్తులు పెట్టుకొని పైకి అమృతాన్ని వెలగబోస్తున్నారన్న విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రధాన పార్టీ నాయకులు పునరాలోచించి ప్రజాభిప్రాయాన్ని సేకరించి సీటు ఖరా రు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని లేకపోతే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మూడో వ్యక్తి అసెంబ్లీ బరిలోకి విజయకేతనం తథ్యమంటూ సంకేతాలు వినిపిస్తున్నాయి. ఏది జరిగినా రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఈసారి ఎవరు గెలిచినా అదృష్టమో, అద్భుతమైనా జరగాల్సిందేనని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## పోస్టరు ఆవిష్కరించిన సర్పంచ్ హేమలత

ఖాజీపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



కొట్లూరు పంచాయతీలోని పుష్పాచలం కొండపై వెలిసిన స్వ యంభూ శ్రీ పుష్పాచలేశ్వర స్వామి దేవస్థానంలో జరుగు తొలి మహా శివరాత్రి సంబరాల కార్యక్రమాల పోస్టరును కొట్లూ రు సర్పంచ్ హేమలత ఆవిష్క రించారు. ఉపసర్పంచ్ కుమారి, వార్డ్ మెంబర్ శివారెడ్డి సతీమణి బండి నాగ సుబ్బమ్మ, గ్రామ పెద్దలు నందలూరు వెంకట సుబ్బారెడ్డి, రామస్వామి, కొట్లూరు గ్రామ భక్తులు, భాకరాపురం గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు. దేవస్థానం పున: ప్రారంభం తరువాత తొలి మహా శివరాత్రి సంబరాలు కావున దేవస్థానం పున: ప్రారంభకుడు, చైర్మెన్, దేవాంగ కుల పూజారి, శ్రీరామరాజ్యం హిందుత్వ చైతన్య వేదిక ట్రస్ట్ వ్యవ స్థాపక అధ్యక్షులు అంబాబత్తుల అండకొండ రాముడు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించుటకు కార్యక్రమాలు పుష్పాచలేశ్వర స్వామి జ్యోతి దర్శనం ఏర్పాటుతో పాటు, రుద్రాక్ష అభిషేకాలు, భస్మాభిషేకము, రాత్రి జాగరణ, భజనలు, కీర్తనలు మొదలగు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

## జయచంద్రారెడ్డికి ప్రజల బ్రహ్మరథం

### – కిటకిటలాడిన ములకల చెరువు పార్టీ కార్యాలయం

బి.కొత్తకోట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



తంబళ్లపల్లె నియోజకవర్గం తెదేపా అసెంబ్లీ టికెట్ దాసిరిపల్లి జయ చంద్రారెడ్డికి దక్కడంతో రెండు రోజులుగా ములకల చెరువు లోని ఆయన స్వగ్ర హం వేలాది మంది జన సందోహంతో కిటకిట లాడింది. ఈ సందర్భంగా నియో జక వర్గంలోని ఆరు మండలాల నుంచి తెదేపా మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ మండల అధ్యక్షులు క్రియాశీలక నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి జయచంద్రారెడ్డికి అభినందనలు తెలుపుతు న్నారు. ఓ దశలో జన సందోహం ఎక్కువై జయచంద్రారెడ్డి ప్రజాభిమానానికి ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఐదేళ్లుగా తెదేపా నిస్తేజంలో ఉండి వైకాపా నాయకుల దౌర్జన్యాలు, అరాచకాలు, అక్రమ కేసులకు భయపడిన పార్టీ శ్రేణులు మమ్ములను ఆదుకునే నాయకుడు వచ్చాడనే ఉద్దేశంతో జయ చంద్రారెడ్డిని ఆలింగనం చేసుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. అభిమానులనుద్దేశించి జయచంద్రారెడ్డి మాట్లా డుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో భవిష్యత్తులో అరాచక, దౌర్జన్యాలు, దోపిడీ పాలనకు చరమగీతం పాడుతామని రాబోయే మన తెదేపా, జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది స్వేచ్ఛగా జీవించే రామ రాజ్యం వస్తుందని భరోసా ఇచ్చారు.

## 50 కుటుంబాలు టీడీపీలో చేరిక

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

తంబళ్లపల్లె మండలం గోపి దిన్నె పంచాయతీకి చెందిన సీని యర్ నాయ కులు చంద్ర ఆధ్వర్యంలో హరిజనవాడకు చెందిన సుమా రు 50 కుటుంబాలు ఆదివారం తం బళ్లపల్లె టీడీపీ అభ్యర్థి జయ చం ద్రారెడ్డిని కలిసి దుశ్శాలువాతో సన్మానించి అభినందించారు. సామాజికంగా కార్యక్రమాలతో నిరుపేద ప్రజల కష్టనష్టాలలో పాల్గొని ఆదుకున్న జయచంద్రారెడ్డి గెలుపునకు కృషి చేస్తామని ఆయనకు హామీ ఇచ్చారు. జయచంద్రారెడ్డి వారితో మాట్లాడుతూ మీ ఆధరాభి మానాలు మరువరానివని మీకు ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కారానికి ముం దుంటానని రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పోరాడి తెదేపా అత్య ధిక మెజార్టీతో గెలిపించుకొని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును, ఎమ్మెల్యే గా తనను గెలిపించాలని కోరారు. ఆయన వెంట జగదీష్, రాజారెడ్డి, మల్లప్ప, శ్రీనివాసులు, రామచంద్ర, నరసింహులు, మల్లప్ప, కార్యకర్తలు ఉన్నారు.

## 2వ డివిన్‌లో టీడీపీలో చేరిన యువకులు

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

2వ డివిజన్ చలమారెడ్డిపల్లె హిల్‌వాలీ తులసి ప్రాజెక్టు కాలనీలో ఎల్.చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆర్.చంద్ర ఓబుల్‌రెడ్డి, చల్లా సుధాకర్, చల్లా రాజా, నంద్యాల మనోజ్‌కుమార్, షేక్ మహ్మద్ రఫీ, మౌలాలీ తదితరులు టీడీపీలో చేరారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసులురెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం యువకులం దరితో సంప్రదింపులు చేసి యువకులందిరినీ టీడీపీలోకి ఆహ్వానించారు. టీడీపీ గెలుపు కోసం యువత మూకుమ్మడిగా కృషి చేస్తామని గట్టి భరోసాను ఆయన ఇచ్చారు. కార్యక్రమంలో నంద్యాల రవికుమార్, బత్తల శ్రీనివాసులు, బత్తల వెంకట రమణ, రాయచోటి శ్రీకాంత్, వల్లెపు తేజ, పెంచలయ్య పాల్గొన్నారు.

## భక్తుల సందడితో నల్ల గంగమ్మ ఆలయం

సంబేపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

దేవరాయ నల్ల గంగమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తుల సందడితో మారు మోగింది. విశేషంగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో అలంకరించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి విశేషంగా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. కోరిన కోర్కెలు తీరిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. నల్ల గంగమ్మ ఆలయ నిర్మాణ కర్త, ధర్మకర్తల మండలి ఛైర్మన్ మునగా మురళీస్వామి, ఈవో కొండారెడ్డి ఆధ్వర్యంలో భక్తుల వసతి సౌకర్యాలపై ఆరా తీశారు.

## ఎస్.వి. సతీష్‌రెడ్డి చుట్టూ పులివెందుల రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

భావించి ఆయనకు ఉన్న టుబ్యాంకు తమవైపు తిప్పుకోవాలన్న భావనతో ఆయా పార్టీల నేతలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. దీంతో ఆయనను కలిసి తమ పార్టీలోకి రావాలంటూ మంతనాలు జరిపారు. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ, బీజేపీలు కూడా సతీష్‌రెడ్డిని కలిసే అవకాశాలు ఉన్నట్లు తెలు స్తోంది. అయితే తన అనుచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని సతీష్‌రెడ్డి తెలిపారు. ఆయన మదిలో ఏముందో ఏమో కానీ ప్రజలు మాత్రం సతీష్‌రెడ్డి టీడీపీవైపు మొగ్గుచూపుతారని, మరికొందరు వైఎస్ఆర్‌సీపీ వైపు మొగ్గుచూపు తారని చర్చించుకుంటున్నారు. సతీష్‌రెడ్డి ఎటువైపు మొగ్గుచూపుతారన్న విష యం మరికొన్ని రోజుల్లో తెలియనుంది.

# గాలేరు-నగిరి ప్రాజెక్టు పూర్తి చేయడం నా ఆశయం

### రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మేడా రఘునాథరెడ్డి

రాజంపేట అర్బన్ ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

రాజంపేట నియోజకవర్గ ప్రజల రుణం తీర్చు కునేందుకు ఈ ప్రాంత అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తానని ఇంత వరకు తెరవెనుక రాజకీయా ల్లో ఉన్నా నని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనకు ఎంపీగా అవకా శం కల్పించి ప్రజలకు సేవ చేసేందుకు, ఈ ప్రాంత అభి వృద్ధికి అవకాశం ఇచ్చారని మేడా రఘునాథరెడ్డి పేర్కొ న్నారు. రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన తర్వాత మొదటిసారి రాజంపేటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా డుతూ రాజంపేట, కోడూరు నియోజకవర్గాల్లో నీరు అందిచేందుకు గాలేరు–నగరి ప్రాజెక్టు పూర్తి చేయడం తన కల అని పేర్కొన్నారు. కాంట్రాక్టరుగానే కాకుండా ఈ ప్రాంత రైతాంగం కోసం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో పని చేస్తానన్నారు. వరదల్లో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభించేలా కాంట్రాక్టరు శ్రీని వాసరెడ్డితో మాట్లాడినట్లు పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత ఈ పనుల ప్రారంభిస్తారని తెలిపారన్నారు. రాజంపేటను జిల్లా కేంద్రంగా చేయాలని సీఎంతో ఫైట్ చేసినట్లు తెలి పారు. చాలా మందికి ఈ విషయం తెలియదనీ, సీఎంతో రాజంపేటను జిల్లా చేయాలని విజ్ఞప్తి చేసినా తన శక్తి అపు డు సరిపోలేదన్నారు. మెడికల్ కాలేజీ కోల్పోయామని సీఎం కు వివరించడంతో ఏర్పాటుకు అనుమతించారన్నారు. సీఎం తన పర్యటనలో స్వయంగా ప్రజలకు మెడికల్ కాలేజీ పైన ప్రకటన చేస్తారన్నారు. రింగ్‌రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తా మన్నారు. రాజంపేట ప్రాంత ప్రజలు తన అన్న మేడా మల్లికార్జున రెడ్డిని రెండుసార్లు శాసనసభకు పంపారనీ, ఆయన ప్రజలకు ఎంతో సేవ చేశారన్నారు. తన అన్న రాజ కీయ ప్రస్థానంతోనే తనకు ఎంపీగా అవకాశం లభించిం దన్నారు. ఉమ్మడి జిల్లాల అభివృద్ధికి పాటుపడతానన్నారు. దక్షిణభారత దేశంలోనే ప్రసిద్ది చెందిన ఒంటిమిట్ట కోదండ రామాలయం అభివృద్ధి, పదకవితా పితామహుదు జన్మస్థలి కోసం, సౌమ్యనాథ స్వామి ఆయన అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. తనకు ఎంపీగా అవకాశం వచ్చేందుకు సహకరించిన రాజంపేట



రేణిగుంట విమానాశ్రయంలో రఘునాథరెడ్డికి స్వాగతం పలుకుతున్న యోగేశ్వర్‌రెడ్డి, పార్టీ నాయకులు

ఎంపీ మిథున్‌రెడ్డికి, ప్రజాప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నంద లూరు ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి, రాజంపేట మార్కెట్ కమిటీ మాజీ ఛర్మన్ యోగేశ్వర్‌రెడ్డి, స్టేట్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గండికోట గుల్జార్ బాష, రాజం పేట పట్టణ జెసిఎస్ కన్వీనర్ రమణ పాల్గొన్నారు.

### రఘునాథరెడ్డికి అపూర్వ స్వాగతం

రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన తర్వాత మొదటిసారి రాజంపేటకు వస్తున్న సందర్భంగా ఆయనకు రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, మేడా మధు సూదన్‌రెడ్డి, మేడా రోహిత్, మేడా విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ సిపి యోగేశ్వర్‌రెడ్డి, ఎపిఐఐసి రాష్ట్ర డరెక్టర్ తంబెళ వేణు గోపాల్‌రెడ్డి, రాజంపేట ఆసుపత్రి అభివృద్ధి కిటీ సభ్యులు హస్తవరం ఉమా మహేశ్వర్‌రెడ్డి, రాజంపేట జెసి ఎస్ కన్వీనర్ గంగిరెడ్డితో పాటు ఆరు మండలాల నేతలు అపూ ర్వ స్వాగతం పలికారు. రేణిగుంట ఎయిర్‌పోర్టులో ఆయనకు స్వాగ తం పలి కారు. అక్కడి నుంచి కాన్వాయ్‌గా రాజంపేటకు బయలుదేరారు. ఊటూ కూరు వద్ద క్రేన్‌తో భారీ పూలమాలలు వేశారు. అనంతరం రాజంపేట పాత బస్టాండులో వైఎస్ విగ్రహానికి రఘునాథరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మేడా భవన్‌కు చేరు కున్నారు. అక్కడ నియోజక వర్గంలోని నాయకులంతా కదలి వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు రఘునాథ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నందలూరు పార్టీ కమిటీ అధ్య క్షులు ఏర్పాటు చేసిన 70కిలోల కేకును రఘునాథరెడ్డి కట్ చేసి వారితో ఆనందం పంచుకున్నారు. కార్యక్రమంలో మందరం వేణుగోపాల్‌రెడ్డి, ఉమా మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



భారీ పూలమాలతో మేడా సోదరులకు సన్మానం



రఘునాథరెడ్డిని సన్మానిస్తున్న రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల

## డీల్ కుదిరితే ఒకే.. లేకుంటే కేసులు..!!


### – సెబ్ అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు

చిట్వేలి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

మా డీల్‌కు ఒప్పుకుని మేము అడిగినంత ముట్టచెబితే మీ పని మీరు చేసుకోవచ్చు. లేకుంటే మీపై కేసులు తప్పవు అన్నట్లు వ్యవహరిస్తున్న సెబ్ అధి కారుల తీరుపై చిట్వేలి మండల వ్యాప్తంగా విమర్శలు గుప్పిస్తున్నాయి. కోడిపం దేలాను, జూదం, అక్రమంగా అమ్మే మద్యాన్ని నివారించడానికి ఏర్పాటు చేసిన సెబ్ అధికారులు తరచుగా మద్యాన్ని తీసుకెళ్లి వారి పేర్లను విక్రయించే ప్రభు త్వ మద్యం షాపు సిబ్బంది దగ్గర సేకరించి వారిపై దాడి చేయడం దొరికినంత దోచుకోవడం, ఆపై ప్రతి నెలా మాకింత ముట్టచెపుతూ నీ పని సజావుగా చేసుకో అంటూ డీల్ మాట్లాడతారు. వారు అడిగిన మొత్తాన్ని ఇచ్చేందుకు అంగీకరిస్తే సరే.. లేకుంటే స్టేషన్ పరిధిలో కేసులు, ఆపై బైండోవర్ కేసులు అంటూ అడ్డ దారిన నివారించాల్సి న అధికారులే జోరుగా అడ్డదారిలో నడవడం ఏమిటని బాధి తులు ప్రశ్నిస్తున్నారు. మద్యాన్ని విక్రయించే షాపుల వద్దే ప్రభుత్వ నిబం ధనలు పాటిస్తే పచ్చని పల్లెటూర్లు మద్యం షాపులుగా మూరే అవకాశం లేదు. అయితే ఏదో సాకుతో కమిషన్ కోసం ప్రభుత్వ మద్యం సిబ్బంది అడిగినంత సరుకును వ్యక్తులకు నిరంతరం విక్రయించడంతో ఏ పల్లెలో చూసినా మద్యం పుష్కలంగా అందుతుంది. అదే అదనుగా జేబులు నింపుకుంటున్నారన్న వార్తలు జోరుగా వినపడుతున్నాయి. ఇటీవల తన తండ్రి మరణించి ఏడాది గడిచి సంవ త్స రికం నిర్వహించాలని ఓ వ్యక్తి 10 బాటిళ్ల మద్యంను ఇంటికి తీసుకెళ్తుండగా గ్రామానికి వచ్చి విచారించినప్పటికీ అతనిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు పిలిపించి కేసులు పెట్టడంతో సెబ్ అధికారుల తీరుపై మండల వ్యాప్తంగా సర్వ త్రా విమ ర్శలు వినిపిస్తున్నాయి. ఇదంతా ఉన్నతాధికారులకు తెలిసే చేస్తున్నారా లేక లోలోపల జేబులు నింపుకుంటున్నారా?? అన్న ప్రశ్నలు విన బడుతున్నాయి. జరిగిన విషయంపై వివరణ అడిగేందుకు సంబంధిత అధికారికి ఫోన్ చేయ గా స్పందించకపోవడం గమనార్హం. అధికారుల తీరు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే అవకాశం ఉందని పలువురు మేధావులు అభి ప్రాయ పడుతున్నారు.

## గ్రంధాలయాన్ని పరిశీలించిన జిల్లా కార్యదర్శి

చాపాడు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



చాపాడు గ్రంధాలయాన్ని ఆదివారం జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్ సందర్శిం చారు. ఈ సంధర్భంగా విధ్యార్థిని విధ్యార్థులతో చదువులు మాకు ఇష్టం కార్యక్రమంలో పాల్గొని వేమన పద్యాలు, సుమతి శతకాలు చెప్పు కోవడం జరిగింది. అనంతరం గ్రంధాలయ రికార్డులను పరిశీలించారు. ఈ కార్య క్రమంలో గ్రంధాలయ శాఖ అధికారి జొన్నవరం శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం

చాపాడు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



మండలంలోని మొరాయి పల్లె గ్రామంలో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన నీటి శుద్ధి కేంద్రాన్ని మైదు కూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ప్రారంభించారు. ఈ సంధ ర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన గ్రామాలలో కొత్త బోర్లు ఏర్పాటుచేయాలన్నారు. మరమ్మత్తులో ఉన్న చేతి పంపులను అందుబాటులోకి తీసుకురావాలసి తెలిపారు. రానున్న వేసవి దృష్ట్యా ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అటవిశాఖ చైర్మెన్ దేవేంద్రారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసుల రెడ్డి, ఎంపీపీ లక్షుమయ్య, ఉప మండల అధ్యక్షురాలు సుభ కరుణమ్మ, మాజీ సర్పంచ్ రామాం జనేయులరెడ్డి, పెద్దిరెడ్డి వెంకటరమణారెడ్డి అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో మైనార్టీలకు పెద్దపీట

### మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 25, ప్రభాతావార్త

రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి ముఖ్యమంత్రి వెయస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పాలనలో మైనార్టీలకు మున్సి పల్ వైస్‌ఛైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక 14వ వార్డులో టిడిపి మైనార్టీ నాయకులు కరీముల్లాతో పాటు 200 కుటుంబాలు మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మైనార్టీ నాయకులకు సాదర స్వాగ తం పలికి వైసిపి కండువా వేశారు. ఈ సందర్భంగా బంగారు రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనలో మైనార్టీలకు పెద్దపీట వేస్తూ ప్రతి సంక్షేమ పధకం లబ్ది చేకూ రిందన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నర సింహా రెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అధారిటి సభ్యులు కాకర్ల నాగేశారెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టిబాబు, వార్డు కౌన్సిలర్ జీలానిబాష వైసిపి నాయకులు ఎద్దుల రాయపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో మేలు జరిగి ఉంటేనే తిరిగి ఆశీర్వదించండి

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు మేలు జరిగి ఉంటేనే తిరిగి ఆశీర్వ దించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆది వారం సాయంత్రం తొమ్మిదో వార్డు లో కౌన్సిలర్ మన్నే సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వారి సతీమణి రాచమల్లు రమాదేవిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ప్రతి ఇంటికి వెల్లి ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపిం చాలని ఆయన అభ్యర్ధించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మీడియాతో మాట్లాడుతూ 9వ వార్డులో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పధకాలు లబ్ది చేకూరాయని తెలిపారు. 9వ వార్డులో ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డిని నూర్‌బాష దూదేకుల సంఘం నాయకులు నాగూరు పరిటాల దస్తగిరి ఘనంగా సత్కరిం చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మి దేవి నాగరాజు, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయల సీమ పోలీస్ కంప్లైంట్ అధారిటి మెంబర్ కాకర్ల నాగశేశారెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు కామి శెట్టిబాబు, కౌన్సిలర్లు జీలాని, షేక్ కమాల్‌బాష, కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, జిల్లా వైసిపి అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన మాజీ కౌన్సిలర్లు

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్‌నాయుడు ఆధ్వర్యంలో బలమైన నాయక త్వా న్ని వైసిపి 41వ వార్డు మాజీ కౌన్సి లర్ గంజికుంట ఆంజనేయులు, ఆయన భార్య మాజీ కౌన్సిలర్ కృష్ణ వేని తమ అనుచరులతో 100 కు పూగా కుటుంబాలతో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధయక్షులు మల్లెల లింగారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్, రాజుపాళెం మండలం మాజీ ఎంపీపీ శెట్టిపల్లె ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, 23, 24వవార్డు ఇంచార్జీ ఖలీల్, కడప జిల్లా జనసేన ప్రోగ్రాం కమిటీ మెంబర్ జీలాన్‌బాష, జనసేన వంశి, జనసేన లక్ష్మణ్, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, ప్రజలు పాల్గొన్నారు.

## రీబక్ నీ రీప్లేస్‌మెంట్ పరికరాలు ప్రారంభించిన మేయర్

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



కడప నగరంలోని మారుతీ నగర్‌లో ఆర్థోపెడిక్ డా.విద్యా సాగర్ రెడ్డి ఆసుపత్రిలో డాక్టర్ రాయల సీమలోనే మొదటిసారిగా కడప నగరంలోనికి తీసు కొచ్చిన రీబక్ నీ రీప్లేస్‌మెంట్ సర్జరీ విత్ రియల్ ఇన్ టెలి జెన్స్ అత్యాధునిక పరికరాలను ఆదివారం నగర మేయర్ సురేష్‌బాబు ప్రారంభించారు. రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం రాబోయే రోజుల్లో రోబోటిక్ టెక్నాలజీ అనే అంశంపై డ్రాయింగ్ కాంపి టీషన్‌లో విజేతలైన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. అనంతరం అతిథులు, డా.సాగర్‌రెడ్డి, డా.లక్ష్మిలు మాట్లాడుతూ నూతన రోబో టిక్ టెక్నాల జీతో మోకాళ్ల కీళ్ల మార్పిడి మరింత కచ్చితత్వంగా జరుగుతుందని రాయలసీమ లోని ప్రజలు ఈ టెక్నాలజీని ఉపయోగించుకోవాలని తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన

దువ్వూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండల పరిధిలోని 2 గ్రామాల్లో మైదుకూరు శాసనసభ్యుడు రఘురామి రెడ్డి సోమవారం పర్యటించనున్నారు. ఇందులో భాగంగా మాచనపల్లెలో నూతన చర్చికి భూమి పూజ చేయనున్నారు. అన్నపుసాత్రపు పల్లెలో ఆర్వో ప్లాంటు ప్రారం భించేందుకు ఎమ్మెల్యే వస్తున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. అలాగే వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించనున్నారు.

## మండిపల్లికి టీడీపీ టికెట్‌పై హర్షం

సంబేపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి రాయచోటి నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా ప్రకటించడంతో ఎన్నారై టీడీపీ సెల్ కువైట్ కోశాధికారి ఏనుగొండ నరసింహ నాయడు, ఈశ్వర్ నాయుడు, ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ కువైట్ అధ్యక్షుడు కుదరపల్లి సుధాకర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. మాజీ సీఎం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఎంతో నమ్మకంతో టీడీపీ టికెట్ రాంప్రసాద్‌రెడ్డికి కేటాయించారన్నారు. ప్రతి ఒక్కరూ రాంప్రసాద్‌రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఎన్నారై టీడీపీ తరుపున అభ్యర్థి గెలుపు కోసం తమ వంతు సహకారం అందిస్తామన్నారు. రాంప్రసాద్‌రెడ్డి అభ్యర్థిత్వం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## లక్కిరెడ్డిపల్లె మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా రామిరెడ్డి

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

లక్కిరెడ్డిపల్లె మండల కాంగ్రెస్ అధ్యక్షుడి కోనంపేకు చెందిన రామిరెడ్డిని నియమిస్తూ అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లా బకాస్ ఉత్తర్వులు జారీ చేశారని రామిరెడ్డి తెలిపారు. రాయచోటిలో జరిగి కాంగ్రెస్ కమిటీ సమావేశంలో మండల అధ్యక్షుడిగా నియామక పత్రాన్ని అందజేశారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసి రాబోయే ఎన్నికల్లో అహర్నిశలు కష్టపడి రాయచోటి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నాకు మండల అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్య క్షుడు అల్లాబకాష్, పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తులసీరెడ్డిలకు రామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కిశోర్‌కుమార్‌రెడ్డిని కలిసిన జనసేన నాయకులు

కలికిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

తెదేపా, జనసేన ఉమ్మడి అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని జనసేన పీలేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దినేష్ తన జనసేన నాయకులతో కలిసి ఆదివారం నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని వారి స్వగృహంలో కలిశారు. మొదట విడతలో పీలేరు ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించినందుకు అభినందనలు తెలిపారు. వారి గెలుపు కోసం పీలేరు నియోజకవర్గంలోని ప్రతి జన సైనికులు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కలికిరి మండల వైస్‌ప్రెసిడెంట్ అస్లాం, ఉపాధ్యక్షులు జబీర్, రవి, ప్రధాన కార్యదర్శి షావల్లీ, ఇమ్రాన్, సీనియర్ నాయకులు రెడ్డప్ప, కేవీ పల్లి మండల అధ్యక్షులు మహేష్, వాయల్పాడు మండల ఉపాధ్యక్షులు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కిశోర్, తేజ, లోకేష్, ఎల్లప్ప పాల్గొన్నారు.

## తొగట వీరక్షత్రియ సంక్షేమ సంఘం నగరశాఖ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా కళ్యా సుధాకర్

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

తొగటర వీర క్షత్రియ సంక్షేమ సంఘం నగర శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం సంఘం కార్యవర్గ సమావేశం జిల్లా అధ్య క్షులు బండారు సూర్యనారాయణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘంలో అందరూ కలిసికట్టుగా ఉంటే ముందుకు వెళ్లేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. నగర శాఖ పటిష్టమైన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. నూతన కమిటీకి శుభా కాంక్షలు తెలిపారు. అధ్యక్షులుగా సుధాకర్, ప్రధాన కార్యదరిశగా నరసింహా రావు, కోశాధికారి టేకూరి సుదర్శన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉమ్మడి సుబ్రమణ్యం, కార్యనిర్వాహక కార్యదర్శి పల్లా మురళీకృష్ణయ్య, గౌరవ సలహాదారులు డా.బం డారు శ్రీనివాసులు, సంగినాదం కొండయ్య, గంజికుంట రఘురామయ్య, పోలి శెట్టి రెడ్డయ్య, పూజల శంకర్, లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా బొజ్జ తిరుమలేష్ నియామకం

కమలాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

తెదేపా విద్యార్థి విభాగం టీఎన్ఎస్ఎఫ్ కడప జిల్లా అధ్యక్షుడిగా బొజ్జ తిరుమలేష్‌ను నియమిస్తూ తెదేపా రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్య క్షుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర తెదేపా ఆదేశాను సారం కడప పార్లమెంటు టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా గొరిగనూరు సుధీర్ రెడ్డిని తొలగించారు.

## అప్పనపల్లెలో తీరిన నీటి సమస్య

### వార్త కథనానికి స్పందన

ఖాజీపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

అప్పనపల్లి పంచాయతీలో వారం రోజుల నుండి నీటి సమస్యతో గ్రామ స్థులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో "అప్పనపల్లె వాసుల తాగునీటి కష్టాలు" శీర్శికన శనివారం వార్తలో కథనం వెలువడిన విశయం పాఠకులకు విదితమే. ఈ మేరకు అధికారులు స్పందించి అప్పనపల్లె గ్రామస్థుల నీటి సమస్యను తీర్చేం దుకు బోర్‌వెల్‌తో ఆదివారం నాడు బోరు వేయించారు. అధికారులు స్పం దించి తాగునీటి సమస్యను తీర్చినందుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మవారి శాలలో ముగిసిన ప్రవచనములు

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



వ్యాస విరచితమైన మార్కం డేయ పురాణం నుండి తీసుకోబడిన "దేవి సప్తశతి" లేక "చండీశప్తశతి" అనే 700శ్లోకాలు ఆధారంగా "చండీ" అమ్మ వారి తత్వాన్ని సర ళంగా శ్రీమతి కొట్రా శారత మూడు రోజుల పాటు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారిశాలలో ప్రవచనములు చెప్పారు. చివరి రోజైన ఆదివారం నాడు ఆర్యవైశ్య సభ వారు కోట్రా శారదని సన్మానించారు. ఈ కార్యక్రమములో భక్తాదులు విరివిగా వచ్చి ప్రవచనములు ఆలకించారు. ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్‌రావు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి మురికి సుబ్ర మణ్యం, కోశాధికారి మిట్టా శంకర్ పర్యవేక్షించి భక్తాదులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షించారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎపిపిఎస్సీ గ్రూప్2 పరీక్ష

**పరిశీలించిన ఆర్డీవో హరిప్రసాద్**

**మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**



ఏపిపిఎస్సీ గ్రూప్2 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. పరీక్షలను మదనపల్లె ఆర్డీవో హరిప్రసాద్, రాష్ట్ర పరిశీలకులు జివి.సుధాకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలు పరిశీలించారు. మదనపల్లె పట్టణంలో 5 పరీక్ష కేంద్రాలు, అంగళ్లులో 2 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు. ఉదయం 9గంటల నుంచే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష రాసే అభ్యర్థులను క్షుణంగా పరిశీలించి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఇచ్చారు. అన్నమయ్య జిల్లాలో 7425 మంది విద్యార్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకోగా, 6161 మంది మాత్రమే హాజరైయ్యారు. 1264మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు.

## ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం చేసింది శూన్యం

**మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా**

**మదనపల్లె, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**



ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి చేసింది శూన్యమని మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. ఆదివారం బెంగుళూరు బస్టాండులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ళు అధికారాన్ని దుర్వినియోగం చేశారని వ్యక్తిగత స్వార్థంతో రాష్ట్ర ప్రయోజనాలను తుంగలో తొక్కి పేద, మద్య తరగతి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. నిత్యవసర ధరలు పెంచి ఇసుక, మద్యం, ల్యాండ్ మాఫియాలతో రాష్ట్ర ఆర్థిక వనరులను దోచుకొన్నారన్నారు. 50రోజుల్లో వైకాపా ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపివేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదని దుయ్యబట్టారు. అనంతరం పట్టణంలోని గౌతమినగర్, వీవర్స్ కాలనీ, కోళ్ళబైలు, రామారావుకాలనీ ప్రాంతాలకు చెందిన 250మంది తెలుగుదేశం పార్టీలో చేరారు.

## అభివృద్ధి పనులు నాణ్యతగా చేపట్టాలి

**వైకాపా ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్**

**మదనపల్లె, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**



పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా ఉండేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. ఆదివారం ఈశ్వరమ్మ కాలనీ నందు కొత్త కాలువ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న రోడ్లు, కాలువల నిర్మాణానికి ప్రభుత్వం వెల్లువులా నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రజా అవసరాల మేరకు ప్రతిచోట పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధి పనులకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వాన్ని ఆదరించి మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, ఎంపిపి వెలుగు రెడ్డమ్మ చంద్రా, సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, జడ్పిటిసిలు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## వైకాపా ట్రాక్‌లో జనసేన సైనికులు పడకండి

**జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మహేష్**

**మదనపల్లె, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**



వైకాపా నాయకుల ట్రాక్‌లో జనసైనికులు పడవద్దని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన టిడిపిన ఉమ్మడి తొలిజాబితాను ప్రకటించిన సందర్భంగా వైసిపి మంత్రులు రోజా, అంబటి రాంబాబులు జనసేన పైన లేనిపోని ప్రేమ చూపుతూ జనసేన, టిడిపిలకు కుమ్ములాటలు పెట్టి వైఎస్ఆర్ సిపి గెలవాలని చూస్తొందన్నారు. వచ్చేది జనసేన టిడిపి ప్రభుత్వమేనని తెలిపారు. వైకాపా నాయకులు కుయుక్తులకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ట్రాక్‌లో పడకుండా స్థానిక నాయకత్వం చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ సూచనల మేరకే పనిచేయాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే ఆలోచించే నాయకుడు ఏ నిర్ణయం తీసుకొన్న మనమందరం కట్టుబడి పనిచేయాలన్నారు. వైకాపా కుయుక్తులను తిప్పి కొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ చిత్తూరుజిల్లా లీగల్‌సెల్ అధ్యక్షులు అమరనారాయణ, నాయకులు మెహిద్దిన్, పవన్, సుబ్బయ్య, వీర మహిళా నాయకురాలు సునీత, నగీన తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంతో సిఏ విద్యార్థి మృతి

**చక్రాయపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

చక్రాయపేట మండలంలోని రాశిపల్లె గ్రామానికి చెందిన ఎం చెన్న కేశవరెడ్డి 22 సంవత్సరాలు అనే వ్యక్తి విద్యుత్ ప్రమాదంతో ఆదివారం ఉదయం మృతి చెందాడు వివరాల్లో కెళ్తే గ్రామ ప్రజలు పోలీసులు మేరకు చెన్న కేశవరెడ్డి నెల్లూరు నారాయణ కాలేజీలో సిఏ ఫైనల్ ఇయర్ విద్య చదువుతుండగా అతను సెలవులు మేరకు తన గ్రామం కే రాజు పల్లెకు వచ్చాడు ఆదివారం ఉదయం తన తండ్రి వాసుదేవ రెడ్డి పొలం వద్ద నీరు పొలాలకు అందిస్తుండగా ఆయనకు భోజనం తీసుకొని పొమ్మని తల్లి లక్ష్మిదేవి చెప్పడంతో చెన్న కేశవరెడ్డి తన తండ్రికి వాసుదేవ రెడ్డికి పొలం వద్ధకు భోజనం తీసుకెళ్లాడు దీంతో అక్కడ కరెంటు పోవడంతో బాబు మోటరు స్టార్ట్ చేసి రావు అనడంతో అక్కడ వెళ్లిన చెన్న కేశవరెడ్డి విద్యుత్ వైర్లను క్రిందపడిన వైర్లను గమనించకుండా ట్రాక్టర్ను ఆన్ చేయడం జరిగింది దాంతో చెన్న కేశవరెడ్డికి విద్యుత్ తీగలు తగలడంతో ఆయన అక్కడికక్కడే మృతి తండ్రి కుమారుడు రాకపోవడంతో విషయాన్ని గమనించి తండ్రి విలవిలలిడిపోయాడు దీంతో గ్రామ ప్రజలకు సమాచారం అందగా పోలీసులు వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి పరీక్షలు నిమిత్తం కొరకు అక్కడికి ఉపదేహాన్ని చేర్చారు ఈ విషయన్ని మండల వైయస్సార్సీపి ఇంచార్జ్ పోయస్ కొండారెడ్డి అక్కడికి చేరుకొని మృతి చెందిన చెన్నకేశవరెడ్డికి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబంలో సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు ఈ కార్యక్రమంలో మండల సమన్వయకర్త ఓబుల్ రెడ్డి జనార్దన్ రెడ్డి రామానుజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కిశోర్‌కుమార్‌రెడ్డిని కలిసిన జనసేన నాయకులు

**కలికిరి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**



తెదేపా, జనసేన ఉమ్మడి అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని జనసేన పీలేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దినేష్ తన జనసేన నాయకులతో కలిసి ఆదివారం నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని వారి స్వగృహంలో కలిశారు. మొదట విడతలో పీలేరు ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించినందుకు అభినందనలు తెలిపారు. వారి గెలుపు కోసం పీలేరు నియోజకవర్గంలోని ప్రతి జన సైనికులు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండల వైస్‌ప్రెసిడెంట్ అస్లాం, ఉపాధ్యక్షులు జబీర్, రవి, ప్రధాన కార్యదర్శి షావల్లీ, ఇమ్రాన్, సీనియర్ నాయకులు రెడ్డప్ప, కేవీ పల్లి మండల అధ్యక్షులు మహేష్, వాయల్పాడు మండల ఉపాధ్యక్షులు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కిశోర్, తేజ, లోకేష్, ఎల్లప్ప పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షల కేంద్రాల తనిఖీ

**కురబలకోట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**



గ్రూపు-2 పరీక్షా కేంద్రాలను ఆదివారం మండలంలోని విశ్వం, మిట్స్ కళాశాల కేంద్రాలను అధికారులు తనిఖీ చేశారు. మండలంలోని కేంద్రాల్లో ఏపిపిఎస్సి సుధాకర్‌రెడ్డి, మదనపల్లె ఆర్డీఓ హరిప్రసాద్‌లు పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. వారి వెంట స్థానిక తహశీల్దార్ ఈశ్వరమ్మ, మదనపల్లె డిఎస్‌పి హరిప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ముదివేడు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి బందోబస్తు నిర్వహించారు.

## ప్రజాపోరు యాత్ర అపూర్వ స్పందన

**రామసముద్రం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**



బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరీ బిజెపి కేంద్ర అధిష్టానం పిలుపు మేరకు బిజెపి మండలాధ్యక్షులు ఇంజం ఆనంద్ కన్వీనర్ భగవాన్ రాజంపేట ప్రజాపోరు యాత్ర కన్వీనర్ నానాబాలకుమార్, వేణు, శబరి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు క్రిష్ణమూర్తి, నెల్లూరుజిల్లా యువమోర్చా ఇన్‌చార్జ్ శ్రీనివాస్, యువమోర్చా సుబ్రమణ్యంనాయుడు, వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పలు పంచాయితీలో పోరుయాత్ర జరిగింది. దేశాన్నిసమైక్యంగా ఉండడానికి మరోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉరందన్నారు.కార్యక్రమంలనో బిజెపి నాయకులు ఇంజం ఆనంద్, భగవాన్, వేణు, క్రిష్ణమూర్తి, శబరి, చంద్రారెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, కదిరప్ప, చంద్రశేఖర్‌రాజు, వేణు, వెంకటేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అవినీతి, అరాచక ప్రభుత్వాన్ని తరిమికొడదాం

**– భాజపా జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి**

**పులివెందుల, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ః**




రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన కొనసాగుతోందని, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనరు శ్రీకాంత్‌రెడ్డి నాయకత్వంలో సింహాద్రిపురం మండలంలో భారీ ఎత్తున ప్రభుత్వ సొమ్మును దోచుకున్నారని జిల్లా భాజపా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం సింహాద్రిపురం మండల కేంద్రంలోని సంతమార్కెట్, బుడ్డయ్యపాలెంలలో ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలుగా చెప్పుకుంటోందన్నారు. కార్యక్రమంలో భాజపా నాయకులు శ్రీనాథరెడ్డి, కె.లక్ష్మినారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ద్వారకనాతరెడ్డి, మహేశ్వరరెడ్డి, భానుప్రకాష్, సుష్మ, సుమన్, లక్షుమయ్య, నల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆవోపా అధ్యక్షులుగా నూకల రెడ్డెయ్య ప్రమాణ స్వీకారం


**బద్వేలు అర్బన్ ,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

ఆవోపా అధ్యక్షులుగా నూకల రెడ్డెయ్య ఆదివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆవోపా అధ్యక్షులు రెడ్డెయ్యతో పాటు పలువురు ప్రముఖులకు వాసవిమాత సన్నిధిలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ మహాసబ లీగల్‌సెల్ అడ్వయిజర్ పీవీఎన్. ప్రసాద్, వైవీయూ ఈసీ మెంబర్ కొండపల్లి చిన్న సుబ్బారావు, ఆవోపా స్టేట్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చప్పరపు సుబ్బారావుతో పాటు పలువురు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో గత 12 సంవత్సరాలుగా ఆవోపా కమిటి అధ్యక్షులుగా నూకల రెడ్డెయ్య తమ పదవికి బాధ్యతగా వహిస్తూ దాతల సహకారంతో అర్హులైన నిరుపేద ఆర్యవైశ్యులను గుర్తించి వారికి అవసరైన మందులు, పెన్షన్, మెడికల్ క్యాంపులు, పేద విద్యార్థులకు విద్యాసామాగ్రిని ఇవ్వడంతో పాటు వారు అందిస్తున్న సేవలను గుర్తించి మరోసారి ఆవోపా అధ్యక్షులుగా వారిని ఎన్నుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. అనంతరం చెన్నకేశంపల్లె ప్రధానోపాధ్యాయులు ఏవి.రమణయ్య, రిటైర్డ్ ఎంప్లాయి సుబ్బారావు, సి.వి. నాగేశ్వరరావు, మాలేపాటి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ నిరుపేద వైశ్యులకు చేయూత నివ్వడంలో అవోపా అధ్యక్షులు రెడ్డెయ్య సేవలు మరువలేనివన్నారు. ఇప్పటికీ ఆరు దఫాలుగా అధ్యక్షులుగా నూకల రెడ్డెయ్య ప్రమాణ స్వీకారం చేపట్టడం, జిల్లాలో ఎక్కడ కూడా వీరి సేవలకు సాటిలేరని కొనియాడారు. అనంతరం ఆవోపా సెక్రటరీ జొన్నలగడ్డ శ్రీధర్, ట్రెజరర్ పత్తినాగేంద్రరావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బచ్చు సురేష్‌బాబు, వల్లకొండు లక్ష్మినారాయణలు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో అవోపా అధ్యక్షులుగా నూకల రెడ్డెయ్య ఉంటూ గత 12 సంవత్సరాలుగా పేద ఆర్యవైశ్యులకు దాతల సహకారంతో అనేక రకాల సేవలందించడం వారితో కలిసి తామంతా కమిటిలో పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం నూతన కమిటి అధ్యక్షులుగా రెడ్డెయ్య, సెక్రటరీగా సీవి.నాగేశ్వరరావు, ట్రెజరర్‌గా టి.సుబ్రమణ్యం ప్రమాణ స్వీకారం చేశారు. వారికి పలువురు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## కష్టపడి చదివినపుడే ఉన్నత ఫలితాలు

**విద్యార్థులు ఆత్మస్థైర్యంలో ముందుకు సాగాలి : అర్బన్ సీఐ యుగంధర్**

**బద్వేలు అర్బన్ ,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**



విద్యార్థులు ఆత్మసైర్యంతో ముందుకు సాగాలని, ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని అర్బన్ సీఐ యుగంధర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టనంలోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాలలో ఫేరవల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ సీఐ యుగంధర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలని, ఆలక్ష్యమే ధ్యేయంగా విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలో కొంతమంది విద్యార్థులు విద్యను నిర్లక్ష్యం చేస్తున్నారని, అది వారికి తగదన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులు స్నేహితభావంగా మెలగాలని విద్యతో పాటు అన్ని రంగాలలో ముందంజలో ఉండాలన్నారు. అనంతరం ఉదయగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల నరసింహారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మినారాయణ, కరస్పాండెంట్ రామ్మోహన్‌రెడ్డి, డైరెక్టర్ రామలింగారెడ్డి, గాదంశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోవాలంటే కష్టపడి, ఇష్టపడి చదివి పరీక్షా సమయాలలో ఒత్తిళ్లకు గురికాకుండా చదివిన పాఠ్యాంశాలను గుర్తు పెట్టుకుని రాశినపుడే తమ లక్ష్యాలను నెరవేర్చుకున్న వారవుతారన్నారు. అనంతరం కళాశాలలో విద్యార్థులు నిర్వహించిన పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను అందరినీ ఆకట్టుకున్నాయి.

## చలివేంద్రాలు ఏర్పాటుచేయడం శ్రేయస్కరం

**పీలేరు, పిబ్రవరి 25 ప్రభాతవార్తః**



రాబోయే వేసవి కాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం శ్రేయస్కరమని మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన నెలవారి సమీక్ష సమావేశంలో పలువురు మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటుచేసి చల్లని నీటి సౌకర్యం కల్పిస్తే శ్రేయస్కరమన్నారు. పాతబస్టాండు, ప్రభుత్వాసుపత్రి, నాలుగురోడ్ల క్రాసురోడ్డు మూడు సెంటర్లలో చలివేంద్రాలు ఏర్పాటుకు ఆమోదం తెలిపి సాధ్యాసాధ్యాలు పరిశీలించి మార్చి మొదటి వారం లో ప్రారంభించుటకు ప్రయత్నాలు చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.కార్యక్ర మంలో మానవత ఛైర్మన్ రామచంద్ర, వెంకటరమన, ప్యారూఖాన్, నాగరాజ, కష్ణమూర్తి, రాజేంద్ర, తాతయ్య, రాజేష్, లక్ష్మీప్రసాద్‌నాయుడు, గఫూర్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నుండి వైఎస్ఆర్‌సీపీలోకి 30 కుటుంబాలు

**వేంపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ః**



చింతలపల్లెలోని జగనన్న కాలనీలోని 30 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్ఆర్‌సీపీలోకి చేరాయి. ఆదివారం జగనన్న కాలనీలో జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్‌రెడ్డి, వైకాపా మండల కన్వీనరు కె.చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ ఎన్.లక్ష్మిగాయత్రిలు ఆ కుటుంబాలకు వైఎస్ఆర్‌సీపీ కుందువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమ పాలన సీఎం జగన్‌తోనే సాద్యమైందని వివరించారు. మాట తప్పని, మడమతిప్పని సీఎం జగన్‌పై బురదచల్లే ప్రయత్నం టీడీపీ నేతలు మానుకోవాలని వారు సూచించారు. మళ్లీ వచ్చేది వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వమే అన్నారు. ఆకుల సురేష్, సీతారాముడు, వాకిటి శివ, పిల్లవాళ్ల లక్ష్మినాగయ్య, పారిశివతో పాటు పలు కుటుంబాలు వైఎస్ఆర్‌సీపీలో చేరాయి.కార్యక్రమంలో ఎంపీటీసీలు కొండయ్య, పఠాన్ రహంతుల్లా, ఎస్సీ కన్వీనరు జయరాములు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**వీరపునాయునిపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ః**

మండలంలోని గంగిరెడ్డిపల్లె గ్రామం వద్ద ఆదివారం ఉదయం బైకును గుర్తు తెలియని కారు ఢీకొట్టడంతో బైకులో ప్రయాణిస్తున్న వేంపల్లెకు చెందిన నారాయణ కుమారుడు చిన్నబాబు అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఇతన్ని స్థానికులు ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న బంధువులు ప్రొద్దుటూరు ఆసుపత్రికి వెళ్లారు. అప్పటికే అతనికి బాగా లేకపోవడంతో కర్నూలుకు తరలించినట్లు తెలిపారు.

## చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తెదేపా- జనసేన కూటమి తొలి జాబితా

**పీలేరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తః**



తెదేపా జనసేన కూటమిలో భాగంగా వచ్చే సాధారణ ఎన్నికల అభ్యర్థులను ప్రకటించడం రాష్ట్ర రాజకీయాల్లో చారిత్రకమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి అన్నారు. ఇరుపార్టీల పొత్తు తొలి జాబితాలో అభ్యర్థుల గెలుపు మరింత ఆత్మవిశ్వాసం పెంచందని కొత్తవారికి అవకాశం కల్పించి 23 మందిని ఎంపిక చేయడం 15 మంది మహిళలకు కేటాయించడం చదువుకున్న వారికి ప్రాధాన్యత కల్పించడం బీసీలకు పెద్ద పీఠ వేయడం, వత్తిరీత్యా వైద్యులు , కాపు, కమ్మ, రెడ్డి లాంటి వారిని అభ్యర్థులుగా ప్రకటించడం ప్రజల్లో పెనుమార్పును తీసుకొచ్చిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజా ప్రయోజనాల కోసం కష్టపడి పనిచేసే వారికి కుల మతాలకు అతీతంగా అందరికి అవకాశం కల్పించడం తెదేపా, జనసేన కూటమి గెలుపుకు శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలో కోటి మూడు లక్షల ముప్పై మూడు వేల మందికి పైగా ప్రజా అభిప్రాయం మేరకు పరిగణనలోకి తీసుకుని తొలిజాబితా సిద్దం చేశారన్నారు. తెదేపా- జనసేన కూటమి జాబితా చూసి తాడేపల్లె ప్యాలెస్‌లో జగన్‌మోహన్‌రెడ్డి వెన్నులో వణుకు మొదలైందని వైసీపీ స్థానికంగా కనీస అభ్యర్థులు కరువవడం సిగ్గుచేటని ఒక చోట నుంచి మరో చోటుకు మార్చి పోటీకి నిలబెట్టడం హాస్యాస్పదంగా ఉందని స్థానికంగా ఉన్న చోట పోటీకి తగని నాయకులు మరోచోట ఎలా గెలుస్తారన్నారు. గత ఎన్నికల్లో జగన్‌రెడ్డి ఎస్సీలకు అణగ దొక్కి ఓటు బ్యాంకుగా వాడుకున్నారని కూటమిలో అధిక ప్రాధాన్యత సముచిత స్థానం కల్పించారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు భావితరాల కోసం రెండు పార్టీలు ఒకటైయ్యారన్నారు.

## ప్రశాంతంగా గ్రూప్ -2 పరీక్షలు

**– కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు**

**– పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కృష్ణారావు**

**రాయచోటి, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త :**

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో ఆదివారం జరిగిన ఎపిపి ఎస్సీ గ్రూప్ -2 పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. ఇంజనీరింగ్ కళాశాల శ్రీరాజు హైస్కూల్ శ్రీదేవపట్ల హరినాథ్‌రెడ్డి డిగ్రీ కళాశాలలో పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు రాస్తున్న సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు పరిశీలించారు. 14 పరీక్ష కేంద్రాల్లో 7425 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా 6,161 మంది పరీక్షు హాజరైయ్యారు. 83 శాతం నమోదు అయింది. జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పరిశీలించారు.ఎపిఎస్సీ అధికారులు ప్రతాప్ రాజశేఖర్‌లు సహకారం అందించారని కలెక్టర్ తెలిపారు.

## హనుమద్వాహనంపై శ్రీరంగనాథుడు


**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ః**



పులివెందులలో వెలసిన శ్రీరంగనాథస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి వారు హనుమద్వాహనంపై ఆశీనులై మెరవణి అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## 29న రామాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**గాలివీడు, ఫిబ్రవరి 25(ప్రభాతవార్త):**



మండల కేంద్రంలోని బుట్టిగారిపల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఈ నెల 27, 28, 29వ తేదీలలో నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. పురోహితులు నాగఫణికిశోర్‌శర్మ ఆధ్వర్యంలో యాగశాల ప్రవేశము, గణపతిపూజ, కలశస్థాపన, పీఠ పూజ, విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించబడునన్నారు. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆకాంక్షించారు.

## భక్తుల సందడితో నల్ల గంగమ్మ ఆలయం

**సంబేపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**

దేవరాయ నల్ల గంగమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తుల సందడితో మారుమోగింది. విశేషంగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో అలంకరించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి విశేషంగా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. కోరిన కోర్కెలు తీరిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. నల్ల గంగమ్మ ఆలయ నిర్మాణకర్త, ధర్మకర్తల మండలి ఛైర్మన్ మునగా మురళీస్వామి, ఈవో కొండారెడ్డిల ఆధ్వర్యంలో భక్తుల వసతి సౌకర్యాలపై ఆరా తీశారు.

## అసమ్మతినేతలు చలో విజయవాడ

**పెద్దమండ్యం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**

తంబళ్ళపల్లెటిడిపి అసమ్మతినేతలు కార్యకర్తలు ఆదివారం రాత్రిచలో విజయవాడలో చ ంద్రబాబును కలవడానికి బస్సుల్లోతరలి వెళ్ళారు. టిడిపిటికెట్ జిశంకర్‌కు కాకుండా జయచంద్రారెడ్డికి ఇవ్వడం జీర్ణించుకోలేకకార్యకర్తలు, నాయకులు,స్వంతఖర్చుతో చంద్రబాబుతో తాడోపేడో తెల్చుకుంటామని బయలుదేరివెళ్ళారు. నియోజకవర్గంలోఇద్దరూ రెడ్లు కావడం,జయచంద్రారెడ్డికి,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బయటిదేశంలోనిఫ్యాక్టరీల్లో, వ్యాపారంలో భాగస్వాములుగా ఉన్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.ఇటీవల ఇద్దరూకలసి మాట్లాడుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.వాల్లిద్దరూఏకమైతేటిడిపిపరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. జయచంద్రారెడ్డి అపరిచితుడని,ప్రజలకు తనంటేచాలామందికి ముఖపరిచయం లేదన్న విమర్శలు వస్తున్నాయి.

## వైసీపీలో చేరిన 125 కుటుంబాలు

**– కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన అంజాద్‌బాషా, సురేష్‌బాబులు**

**కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**



నగరంలోని 21, 19వ డివిజన్లలో బీసీ వర్గానికి చెందిన 125 కుటుంబాలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, మేయర్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో వైసీపీలో చేరాయి. ఆదివారం 21వ డివిజన్ కార్పొరేటర్ సుజాత, డివిజన్ ఇన్‌ఛార్జి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కీ.శే.కన్నా రక్త సంబంధీకులైన గణేష్, కార్తీక్, సాయిబాబా, వెంకటకృష్ణ, వెంకటేశ్వర్లు, నవీన్, జగదీష్, కృష్ణ, సుబ్రమణ్యం, జగన్, నిశాంత్, బాలాజీ వారి కుటుంబ సభ్యులు మిత్ర బృందం 50 కుటుంబాలకు చెందిన వారు వైసీపీలో చేరారు. అలాగే 19వ డివిజన్ కార్పొరేటర్ శిరీష ఆధ్వర్యంలో పూసర్ల సామాజిక వర్గానికి చెందిన తన్నీరు సురేంద్ర, రమణ వారి బంధువర్గానికి చెందిన 75 కుటుంబాలు వైసీపీలో చేరాయి. కండువాలు వేసి పార్టీలోకి అంజాద్‌బాషా, సురేష్‌బాబులు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు తీరుకు ఆకర్శితులై వైసీపీలో చేరారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు నిత్యానందరెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ ఛైర్మన్ పులి సునీల్‌కుమార్, అహ్మద్ బాషా, సీనియర్ నాయకులు అఫ్జల్‌ఖాన్, నగర అధ్యక్షుడు నారపురెడ్డి సుబ్బారెడ్డి, కార్పొరేటర్లు ప్రసాద్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సుబ్బరాయుడు, సుజాత, శిరీష, లక్ష్మయ్య, బాలకృష్ణారెడ్డి, మల్లికార్జున, భాస్కర్, రామలక్ష్మారెడ్డి, బాలస్వామిరెడ్డి, జయచంద్రారెడ్డి, తోటా కృష్ణ, అర్జున్, మునిశేఖర్‌రెడ్డి, మురళీ, అర్జున్, దశరథరామిరెడ్డి, షఫీ, అలీఅక్బర్, శ్రీరంజన్‌రెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు రమణాయాదవ్, శ్యాంసన్, నూర్, అమర్నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ మెకానికల్ బ్రాంచ్‌ను తనిఖీ చేసిన ఎన్‌బీఏ బృందం

**– సంతృప్తి వ్యక్తం చేసిన బృందం**

**ప్రొద్దుటూరు క్రైం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు పాలిటెక్నిక్ కళాశాలలోని మెకానికల్ ఇంజినీరింగ్ బ్రాంచ్‌కు సంబంధించి గత 3 రోజులుగా జరిగిన నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ బృందం తనిఖీ కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. 10 విభాగాలకు సంబంధించి క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రొద్దుటూరు మెకానికల్ ఇంజినీరింగ్ బ్రాంచ్‌కు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్ గుర్తింపు లభిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి అనేక నిధులు, రాయితీలు మంజూరవుతాయి. మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రాంగణ నియామకాల్లో ఎక్కువ మంది అర్హత సాధిస్తారు. ఎన్‌బీఏ బృందం తనిఖీ అనంతరం బృందం ఛైర్మన్ డా.రాజీవ్ మెకానికల్ బ్రాంచ్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము తనిఖీ చేసిన 10 విభాగాలలో 9 విభాగాలు సంతృప్తికరంగా ఉన్నాయని కితాబిచ్చారు. ఇంకా ప్లేస్‌మెంట్స్ విషయంలో పురోగతి సాధించాలని, స్థానిక పరిశ్రమల యాజమాన్యంతో సరైన అవగాహన ఏర్పరచుకోవాలని సూచించారు. తాము తనిఖీ చేసిన స్టాఫ్ ఫెసిలిటీస్, హాస్టల్ ఫెసిలిటీస్, వర్క్‌షాప్, ల్యాబ్, ఈఎన్‌సీ ల్యాబ్, కంప్యూటర్ న్యూమరికల్ కంట్రోల్ మిషన్ ల్యాబ్, క్యాడ్ లాబ్ తదితర వాటిపై సంతృప్తికరం గా ఉన్నాయన్నారు. ఫిజికల్ డైరెక్టర్ యాక్టివిటీస్ ప్లేగ్రౌండ్ సందర్శించామని అందులో తాము పూర్తి సంతృప్తి చెందామన్నారు. కార్యక్రమంలో ఎన్‌బీఏ బృందం సభ్యులు ప్రొఫెసర్ డా.అలీ, ప్రొద్దుటూరు పాలిటెక్నికల్ మెకానికల్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్‌మెంట్ జె.అశోక్‌బాబు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కాశిరెడ్డి , లెక్చరర్లు సురేష్‌బాబు, రాజేష్, హరీష్, మురళీ, సునీత, సువర్ణ, వర్క్‌షాప్ సూపరింటెండెంట్ జీవరాజ్ పాల్, వరప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షలకు 315మంది హాజరు

**పీలేరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్తః**

స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) ద్వారా నిర్వహించిన గ్రూపు-2 పరీక్షలు నిర్వహించారు. పరీక్షల నిర్వహణ అధికారి అజీజ్, ప్రిన్సిపాల్ సుధాకర్ పర్యవేక్షణలో 400 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా అందులో 315 మంది మాత్రమే పరీక్షలు హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించి పకడ్బంధీగా నిర్వహించినట్లు తెలిపారు.

## జయచంద్రారెడ్డితో 50 కుటుంబాలు టీడీపీలో చేరిక

**తంబళ్లపల్లె, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచాయతీకి చెందిన సీనియర్ నాయకులు చంద్ర ఆధ్వర్యంలో హరిజనవాడకు చెందిన సుమారు 50 కుటుంబాలు ఆదివారం తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డిని కలిసి దుశ్శాలువాతో సన్మానించి అభినందించారు. సామాజికంగా కార్యక్రమాలతో నిరుపేద ప్రజల కష్టనష్టాలలో పాల్గొని ఆదుకున్న జయచంద్రారెడ్డి గెలుపునకు కృషి చేస్తామని ఆయనకు హామీ ఇచ్చారు. జయచంద్రారెడ్డి వారితో మాట్లాడుతూ మీ ఆధరాభిమానాలు మరువరానివని మీకు ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కారానికి ముందుంటానని రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిలా పోరాడి తెదేపా అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. ఆయన వెంట నాయకులు జగదీష్, రాజారెడ్డి, మల్లప్ప, శ్రీనివాసులు, రామచంద్ర, నరసింహులు, మల్లప్ప, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలాల నుంచి భారీగా విచ్చేసిన టిడిపి కార్యకర్తలు

**రాయచోటి టౌన్, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త :**




రాయచోటి నియోజకవర్గానికి అసెంబ్లీ అభ్యర్థిగా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేరును అధిష్టానం ప్రకటించడంతో రాముడు విజయం తథ్యం మెజార్టీయే లక్ష్యం అని టిడిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే టికెట్ తన అభిమాన నాయకుడైన మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి రావడంతో ఆదివారం ఆయనకు శాలువలతో గజమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని మండలాల నుంచి భారీగా తరలివచ్చిన టిడిపి నాయకులు అభిమానులు, కార్యకర్తలతో పండుగ వాతావరరణంలా మారిన మండిపల్లి భవనం అనంతరం కార్యకర్తలు మాట్లాడుతూ మా అభిమాన నాయకుడైన రాంప్రసాద్‌రెడ్డికి టిడిపి టికెట్ కేటాయించినందుకు అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలకు అన్ని వేళలా నేనున్నానంటూ పలికే నాయకుడని, ఆయనకు టికెట్ రావడంతో చాలా సంతోషంగా ఉన్నామన్నారు. నియోజకవర్గ ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తానని ఆయన తెలిపారు.

## పొలిట్ బ్యూరోని కలిసిన మండిపల్లి రాముడు

**రాయచోటి టౌన్, ఫిబ్రవరి 25, ప్రభాత వార్త :**



రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆదివారం కడప టౌన్‌లోని టిడిపి కార్యాలయం నందు పొలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాసులు రెడ్డి (వాసు)ని మర్యాదపూర్వంగా కలిసి దుశ్శాలువ, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. అనంతరం వాసు మాట్లాడుతూ టిడిపి అభ్యర్థిగా రాంప్రసాద్‌రెడ్డి పేరు మొదటి జాబితాలో రావడంతో ఆయనను అభినందించారు. రాంప్రసాద్‌రెడ్డి ప్రజా బలం ఉన్న అభ్యర్థి అని కార్యకర్తల కోసం కష్టపడే మనస్తత్వం ఉన్న నాయకుడు అని తెలిపారు.


జననేతకు... జయహో
THANK YOU
CM SIR
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ
YSR CONGRESS PARTY
మేడా వెంకట మల్లికార్జున రెడ్డి
శాసనసభ్యులు,
రాజంపేట, అన్నమయ్య జిల్లా
మేడా మధుసూధన్ రెడ్డి
MD: MRKR Constructions
✶నేను విన్నాను నేను ఉన్నాను... అంటూ జనం గుండెల్లో నిలిచావు
✶మాట తప్పను.. మడమ తిప్పను... అని నమ్మిన వారికి అభయమిస్తావు
✶అక్క చెల్లెమ్మలకు ఆసరా ఇస్తావు ✶అమ్మలకు అమ్మ ఒడిని అందిస్తావు
✶భద్రత లేని వారికి భరోసా ఇస్తావు
✶ఛిద్రమైన బతుకులకు చేయూతనిస్తావు
✶నవర్నాతలు అందరికీ పంచుతావు ✶అడగని వారికీ బటన్ నొక్కి..
నేనున్నా అంటావు
✶ఎన్నికల్లో హామీలను ఓ బైబిల్.. ఓ భగవద్గీత...
ఓ ఖురాన్ లా గౌరవిస్తావు... మా నమ్మకం మీరే జగనన్నా...
మా కుటుంబాన్ని అక్కున చేర్చుకుని...
రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ
చరిత్రలో మొదటిసారి రాజ్యసభకు ఎంపిక చేసి MPగా
అవకాశం కల్పించిన గౌరవనీయులు
ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ వైయస్ జగన్మోహన్‌రెడ్డి గారికి మేడా కుటుంబం
తరపున హృదయపూర్వక ధన్యవాదాలు...
మేడా రఘునాథ రెడ్డి
రాజ్యసభ సభ్యులు